## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భూపాలపల్లి రూరల్:** విద్యుత్ మరమ్మతు పనుల దృష్ట్యా నేడు(ఆదివారం) చెల్పూరు, జంగేడు, (పెద్దాపూర్)కొండాపూర్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డివిజనల్ ఇంజనీర్ పాపిరెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### పార్టీ కార్యక్రమంలా సైన్స్ ఫెయిర్



**భూపాలపల్లి అర్బన్:** జిల్లా కేంద్రంలోని శనివారం ప్రారంభించిన జిల్లా స్థాయి ఫెయిర్ వేదిక రాజకీయ పార్టీ సభగా కనిపించిందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు చర్చించుకున్నారు. అధికారికంగా నిర్వహించిన సభ వేదికపైకి నిర్వాహకులు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక నాయకులను కూడా ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ముందస్తు ఆహ్వాన సమాచారం అందకపోవడంతో పలువురు హజరుకాలేదు.

### ఆర్థిక సాయం



**టేకుమట్ల:** మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మాదారపు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ ప్రజాప్రతినిధులు శనివారం పరామర్శించి రూ.11వేలను ఆర్థిక సాయం అందజేశబూరు. పాలాల సరోత్తంరెడ్డి, ఆది రఘు, నిమ్మల స్వామి, పైడి, సరోత్తంరెడ్డి, బొడ్డు సదానందం, ఓదెల రాజు, రేనుకుంట్ల శ్రీధర్, బందెల నరేష్, ఈర్ల సతీశ్, లచ్చిరెడ్డి, గందం సారయ్య, మందల రాజు, సరికొమ్ముల రవీందర్, అశోక్, బందెల శ్రీను తదితరులు ఉన్నారు.

### కాళేశ్వరంలో చెడగొట్టు వాన

**కాళేశ్వరం:** మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో శనివారం రాత్రి గంటన్నర పాటు మోస్తారు వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం కురువడంతో రైతులు ఆందోళన చెందారు. పొలాల్లో ఆరబెట్టిన వడ్లు తడిసిపోతాయని పట్టాలు కప్పి ఊపిరిపీల్చుకున్నారు. పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ఆలస్యం కావడంతో వరిధాన్యం కల్లాల్లో నిల్వ ఉండడంతో రైతులు పట్టాలు కప్పి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కాపలా కాస్తున్నారు. మండలంలో ఆయా గ్రామాల్లో సూరారం, బొమ్మాపూర్, బెగుళూర్, అన్నారం, మెట్‌పల్లి, అంబట్‌పల్లి, మహదేవపూర్ తదితర గ్రామాల్లో భారీవర్షం కురిస్తే వడ్లు వరద నీటిపాలు అవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరికోతలు కూడా చివరి దశకు చేరుతున్నాయి. పొలాల్లో ఉన్న వరి కూడా నేలపాలు కానుందని రైతులు మొరపెట్టుకుంటున్నారు.

### ఆటోల బంద్ ప్రశాంతం



**కాళేశ్వరం:** మహదేవపూర్ మండల కేంద్రంలో ఆ టోడ్రైవర్లు తమ డిమాండ్ల సాధనకు శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆటో జేఏసీ అధ్యక్షుడు తాజొద్దీన్ ఆధ్వర్యంలో బంద్ పాటించి తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు అక్రమ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**కాటారం:** ఆటో డ్రైవర్ల జీవనోపాధి భరోసా కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ పిలుపు మేరకు శుక్రవారం మండలంలో నిర్వహించిన ఆటోల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు కారణంగా ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి రూ.12 వేలు ఆటోడ్రైవర్లకు భృతి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

**రేగొండ:** ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో ఆటోల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్ల జీవితం ఆగమ్యగోచరంగా మారిందన్నారు. ఆటో డ్రైవర్లు కమలాకర్, కిరణ్, రఘు, రాజు , శ్రీనివాస్, యుగేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడి ధాన్యం అక్కడే..

- అకాల వర్షానికి తడిసిన వడ్లు
- రైతులకు తప్పని తిప్పలు



ధాన్యం కుప్పలపై కప్పిన పరదాలు

**టేకుమట్ల:** మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు చేయకపోవంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు, మండలంలో రాఘవరెడ్డిపేట, గుమ్మడవెల్లి, వెల్లంపల్లి, ఎంపేడు, పంగిడిపల్లి, వెలిశాల, రామకిస్టాపూర్(వి), వెంకట్రావుపల్లిలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. దీంతో రైతులు వానాకాలం పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి సుమారు 15 నుంచి 20 రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటి వరకు కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ఒక్క ధాన్యపు గింజను కూడా కొనకపోవడంతో ఉదయం నుంచి రాత్రి వరకు రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయింది. ఇన్ని రోజులు తేమశాతం కోసం పడిగాపులు కాసిన తమకు వర్షం మరో ఇబ్బంది కలిగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అరకొర కొనుగోళ్లు మాత్రమే చేపట్టడంతో పాటు, మరి కొన్ని కొనుగోలు కేంద్రాల్లో అసలే కొనుగోళ్లు చేపట్టకపోవడంతో అధికారులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు కేంద్రాల్లోనే తీసుకోవాలని, మళ్లీ తేమ పేరుతో ఇబ్బందులకు గురిచేయొద్దని రైతులు వాపోతున్నారు.

## నాపాక ఆలయానికి హద్దులు కేటాయింపు



హద్దులు కేటాయిస్తున్న అధికారులు

**చిట్యాల:** మండలంలోని నైన్‌పాక గ్రామంలోని నాపాక శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ 401 సర్వే నంబర్‌లో 2.18 గుంటల విస్తీర్ణానికి సంబంధిత అధికారులు శనివారం హద్దులు కేటాయించారు. గతంలో నాపాక ఆలయం చుట్టూ ఉన్న భూమి అన్యాక్రాంతం కావడంతో గ్రామస్తులు ఎండోమెంట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన అధికారులు ఆలయం చుట్టూ ఉన్న భూమికి సర్వే చేసి హద్దులు కేటాయించారు. అలాగే 402, 403 సర్వేలో కూడా మరింత భూమి ఉన్నట్లు దానిని వెంటనే సర్వే చేసి ఆలయం భూములకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్ పరిశీలకురాలు కవిత, దేవాదాయ శాఖ సర్వేయర్ అనిల్, దేవాదాయ అర్చకులు ప్రభాకారాచార్యులు, ఆలయ చైర్మన్ యాదండ్ల రాజయ్య, గ్రామస్తులు ఎర్రయ్య, ఐలయ్య, కమల, గట్టయ్య, నక్క భాస్కర్, దేవేందర్‌రెడ్డి, ఐలయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

## హైస్కూల్‌గా అప్‌గ్రేడ్

**కాటారం:** మహాముత్తారం మండలం బోర్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను హై స్కూల్‌గా అప్‌గ్రేడ్ అయింది. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈ.వి.నరసింహారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బోర్లగూడెం ప్రభుత్వ పాఠశాల 2022–23 సంవత్సరంలో ఎనిమిదవ తరగతికి, 2023–24 సంవత్సంలో 9వ తరగతికి, 2024–2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వరకు అనుమతి లభించింది. బోర్లగూడెంలో పాఠశాల హై స్కూల్‌గా ఉన్నతి చెందడంతో పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుంది. విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకోవడంపై ఈ ప్రాంత ప్రజలు, విద్యావేత్తలు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశం మెచ్చిన మన ‘చపాట’

- వరంగల్ మిర్చికి దక్కిన జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ ట్యాగ్
- తెలంగాణ నుంచి 18వ ఉత్పత్తిగా ప్రత్యేక గుర్తింపు



**సాక్షి, వరంగల్:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికంగా పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ ట్యాగ్ (జీఐ ట్యాగ్) లభించింది. ఇప్పటికే తెలంగాణ నుంచి పోచంపల్లి ఇకత్, కొండపల్లి బొమ్మలు, కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నిర్మల్ బొమ్మలు, హైదరాబాద్ హలీమ్ వంటితో పాటు మరి కొన్ని భౌగోళిక గుర్తింపు దక్కించుకున్నాయి. తాజాగా ఈరేసులో దేశంలోనే అత్యంత తీపి మిర్చి రకంలో ఒకటైన చపాట వరంగల్ మిరప నిలిచింది.

చపాట మిరపకు జీఐ ట్యాగ్ కోసం తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా.. ఇండియన్ పెటెంట్ ఆఫీస్ (ఐపీఓ) తాజాగా ఆమోదించింది. ‘జియోగ్రాఫిక్ ఇండికేషన్స్ జర్నల్’లోనూ చపాట రకం మిర్చికి సంబంధించిన వివరాలు ప్రచురితమయ్యాయి. రెండేళ్ల క్రితం చపాట మిర్చికి వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాకు రూ.లక్ష వరకు ధర పలికింది. తాజాగా జీఐ ట్యాగ్‌తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యింది.

**18వ ఉత్పత్తిగా చపాట..**

చపాట మిర్చి.. పొట్టిగా.. లావుగా టమాటను పోలి ఉంటుంది. ఈ రకం మిరపను ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు చాలా కాలంగా పండిస్తున్నారు. డబుల్ పట్టి, సింగిల్ పట్టి, లంబుకాయ, టమాట మర్చి తదితర పేర్లతో దీన్ని పిలుస్తుంటారు. ఈరకం మిరపలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ముఖ్యంగా విత్తనోత్పత్తిని రైతులు స్వయంగా చేసుకోవడంతో పాటు పంట సాగులో కూలీల ఖర్చు కూడా ఎంతో తక్కువ. అందుకే చపాట మిర్చిసాగులో రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా బాగా కలిసి వస్తోంది. వరంగల్ మిరపకాయ అని కూడా పిలవబడే చపాట మిర్చి రంగు ప్రత్యేకంగా ఉంటుంది. మెక్సికన్ క్యాప్సికమ్‌ను పోలి ఉండే ఈ మిరపను ఉమ్మడి జిల్లాలోని పరకాల, రేగొండ, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఏటూరునాగారం, ములుగు ప్రాంతాల్లో దాదాపు 15,318 ఎకరాల్లో సాగు చేస్తుంటారు. ఈమిర్చి ఎక్కువ ఎరుపు రంగులో ఉండడంతో పాటు కారం తక్కువగా ఉంటుందని ఉద్యాన విశ్వవిద్యాలయ అధికారులు, మిర్చి రైతులు చెబుతున్నారు. స్కోవిల్లే స్కేల్‌లో ఈ మిరపకాయ యొక్క ఘాటు తక్కువగా ఉంటుందని తేలింది. ఈ మిర్చిని ఆహారశుద్ధి పరిశ్రమ, రెస్టారెంట్లు, బేవరేజెస్, పచ్చళ్ల తయారీలో అధికంగా వీటిని ఉపయోగిస్తున్నారు. ఈ మిర్చికి అంతర్జాతీయంగా, మరీ ముఖ్యంగా తూర్పు ఆసియాలో విపరీతమైన డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు. ఇందులో అనేక రకాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ మిర్చికి భౌగోళిక గుర్తింపు రావడంతో.. తెలంగాణ నుంచి జీఐ ట్యాగ్ సాధించిన 18వ ఉత్పత్తిగా చపాట వరంగల్ మిర్చి నిలిచింది.

## స్టడీ మెటీరియల్ పంపిణీ

**భూపాలపల్లి అర్బన్ :** వరంగల్‌కు చెందిన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మునిసిపాలిటీ పరిధిలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు శనివారం ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు అశోక్ తెలిపారు. పాఠశాల ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జీ విద్యాశాఖ అధికారి రాజేందర్ హాజరయ్యారు. ఎన్ఆర్ఐ విక్రాంత్ సహకారంతో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, స్టడీ చైర్లు అందజేశారు.

## 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

- పిడమర్తి రవి



మాట్లాడుతున్న పిడమర్తి రవి

**భూపాలపల్లి రూరల్:** మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో 80 శాతం మాదిగలు ఉంటే 20 శాతం మంది మాలలు ఉంటారన్నారు. కావున జిల్లాల వారిగా ఎంత మంది మాదిగలు ఎంతమంది మాలలు ఉన్నారని లెక్కలు తీసి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 52 కులాలకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని హైదరాబాద్‌లో వర్గీకరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మైస ఉపేందర్, వీరేందర్, కిషోర్, శ్రీకాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట మధు

**మల్హర్:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ సంబురాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో భాగంగా శనివారం మల్హర్ మండలంలోని తాడిచర్లలో పుట్ట మధు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన ప్రభుత్వం సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, నాయకులు గోనె శ్రీనివాసరావు, వాల యాదగిరిరావు, కోట రవి, తా జొద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీశ్, సత్తయ్య, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్‌రావు, అయ్యూబ్‌ఖాన్, బాలజీ, శ్రీశైలం, రాము, రవి, మల్లేశ్, సత్యనాయణ పాల్గొన్నారు.

**దళితబంధు అమలు చేయాలి**

**కాటారం:** రాష్ట్ర ప్రభుత్వానికి దళితులు, బడుగు బలహీన వర్గాలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే వెంటనే దళిత బంధు, బీసీ బంధును యథావిధిగా అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు డిమాండ్ చేశారు. దళితబంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి కల్యాణ మండపంలో శనివారం దళితబంధు ధర్మయుద్ధం కార్యక్రమం నిర్వహించారు. దళితబంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్ట మధు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్ని, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్‌లోని దళిత నాయకులు మేల్కొని దళితుల పక్షాన యుద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దళితబంధు సాధన సమితి నాయకుడు ఊట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. దళిత బంధు లేదా అంబేడ్కర్ అభయ హస్తం పథకంను నియోజకవర్గంలో గతంలో ఎంపికైన లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు జక్కు రాకేశ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ‘ప్రజాపాలనపై మాట్లాడే అర్హత లేదు’

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కాటారం:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన విజయోత్సవ సంబురాల గూర్చి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ విజయవంతంగా ఏడాది కాలం పూర్తి చేసుకుందన్నారు. మంథని ప్రాంతంలో మంత్రి శ్రీధర్‌బాబు చేపడుతున్న అభివృద్ధి పనులను ఓర్చుకోలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యేగా నాలుగు ఏళ్లలో వేలాది కోట్ల రూపాయలు అక్రమంగా కూడబెట్టారని, మంథని నియోజకవర్గంలో రౌడియిజానికి ఆజ్యం పోశారని ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, యూత్ అధ్యక్షుడు చీటూరి మహేశ్, నాయకులు నవీన్‌రావు, దబ్బెట రాజేశ్, కొట్టె ప్రభాకర్, కదారి విక్రమ్, చీమల రాజు, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్, మంత్రి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంపై అవగాహన

**కాటారం :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో జైదేవ్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పథకం అమలు తీరు, విధి విధానాలపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ దేవరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

**టేకుమట్ల:** నియోజకవర్గానికి మంజూరైన 3500 ఇందిరమ్మ ఇళ్లను అర్హులందరికీ కేటాయిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సంవత్సర కాలంలోనే మండలంలో వంతెన పునఃనిర్మాణం, తహసీల్దార్, ఎంపీడీఓ భవనాలకు శంకుస్థాపన, టేకుమట్ల–నవాబుపేట ప్రధాన రోడ్డు నిర్మాణం, చెరవులు మరమ్మతులు, రోడ్ల మరమ్మతులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ రఫీ, రాష్ట్ర నాయకులు రాంనర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ అనిత, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగి రవి, గాదర్ల అశోక్, కత్తి సంపత్, దొంతుల శ్రీనివాస్, శాస్త్రాల కిరణ్, వీరేశం పాల్గొన్నారు.

**మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**చిట్యాల:** మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన–ప్రజావిజయోత్సవ సంబురాలకు ఆయన హాజరై మాట్లాడారు. నియోజవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ చైర్మన్ కత్తి వెంకటస్వామి, పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, దొడ్డి కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, గడ్డం కొమురయ్య, మాజీ జెడ్పీటీసీలు పులి తిరుపతి రెడ్డి, ఓరం సమ్మయ్య, తహసీల్దార్ హేమ, ఎంపీడీఓ జయశ్రీ పాల్గొన్నారు.



చిట్యాలలో..

**రేగొండ(కొత్తపల్లిగోరి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు తప్పకుండా అమలు చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే బాలయ్యపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, జిల్లా, మండల నాయకులు సంపత్‌రావు, ఓంప్రకాశ్, వీరబ్రహ్మం, సుదర్శన్, ప్రేమాజీ, శివాజీ, ఈర్ల శ్యామ్, ఓమాజీ, సాధు భిక్షపతి, నిమ్మల రాజు, పసుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- ఎంఈఓ రఘుపతి



చిట్యాల: కబడ్డీ ఆడుతున్న ఎంఈఓ రఘుపతి

**చిట్యాల:** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో సీఎం కప్ గ్రామ స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. గ్రామ స్థాయిలో గెలిచిన క్రీడాకారులు మండల స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం రఘుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**క్రీడల్లో రాణించాలి**

**మొగుళ్లపల్లి:** చదువుతో పాటు క్రీడలలో విద్యార్థులు రాణించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ శైలజ అన్నారు. శనివారం పాఠశాలలో సీఎం కప్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట దీక్ష



కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

**భూపాలపల్లి అర్బన్:** సమగ్ర శిక్షా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శనివారం విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొని మద్దతు తెలిపారు. 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రేగుల సహదేవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎండీ చాంద్‌పాషా, తోకల వేణు, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత మాట్లాడుతూ.. రెండు రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రేగూరి సుభాకర్‌రెడ్డి, కుసునపు కిరణ్‌కుమార్, పెండెం మధుసూదన్, నక్క తిరుపతి, కుర్రె ప్రవీణ్, రమేష్‌నాయక్, తిరుపతి, సేవానాయక్, విజయపాల్ రెడ్డి, విజయ్ భాస్కర్, కృష్ణ, గణేష్, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### పాముకాటుతో వృద్ధురాలి మృతి

**మొగుళ్లపల్లి:** మండలంలోని మొట్లపల్లిలో శనివారం జన్నె లచ్చమ్మ(80) ఇంట్లో నిద్రిస్తుండగా పాము కాటేసింది. దీంతో చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించి, అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం పరకాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. మృతురాలి కుమారుడు జన్నె సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

**భూపాలపల్లి అర్బన్:** కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై చర్చాలన్నారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు మడికొండ స్వామి, నాయకులు బాబు, భాస్కర్, రమేష్, సరళ, భిక్షపతి, శంకర్, మొగిలి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT MULUGU**
**I.A.No. 26 of 2024**
**in**
**M.V.O.P. No. 637 of 2022 (New)**
**M.V.O.P. No. 976 of 2014 (Old)**

**Between :**
Banothu Babu, S/o. Lalu, Age: 28 yrs, Occu: Nill, R/o. Kothuru Village, Mulugu Mdl & Dist.
............Petitioner

And
1) T. Sudhakar Benerjee, S/o. Krishnamurthy, Age: Major, R/o. H.No. 1-29, Rajupet Vill, Mangapet Mdl, Mulugu Dist.
2) The New India Assurance Co., Lte., rep., by its Divisional Manager, Warangal..
3) Gottimukkula Raji Reddy, S/o. Malla reddy, Age: 55 yrs, R/o. Shiva Nagar, D.No. 16-10-1011, WRL, N/o. Jubli Nagar of Regonda (M), Jayashankar Bhupalpally.
........Respondents

**PUBLIC NOTICE**

It is hereby informed that the above named petitioner filed the M.V.O.P. against the Respondents who are the owner of the crime vehicle, insurer and driver of the crime vehicle, seeking the Hon'ble Court for grant of compensation amount from the respondents. But the proposed party / respondent No.3 who is the driver of the crime vehicle in above case who avoiding in receive of summons/notices from the Hon'ble Court. It is further informed that the above said I.A.No. 26/2024 in M.V.O.P.No. 637/2024 (new), M.V.O.P.No. 976/2014 (old) is posted to 20-12-2024 for the appearance of proposed party / respondent No. 3 by name Gottimukkula Raji Reddy, S/o. Malla reddy, Age: 55 yrs, R/o. Shiva Nagar, D.No. 16-10-1011, WRL, N/o. Jubli Nagar fo Regonda (M), Jayashankar Bhupalpally appearance at 10:30 AM before the said Hon'ble Court either in person or through an advocate to give answer to the claim, failing which the matter will be decide in your absence. Hence, yor are summoned to appear before the Hoborable Court on the above date and time.

Hence theis Public Notice.

*//by order of the court//*

yours faithfully,
**BOLLY SARANGAPANI**
Advocate
Mulugu. Cell: 9912234162.